01ATP06F_01ATP06F.qxd 06-08-2025 PM 11:13 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 07 ఆగస్టు 2025 పేజీలు : 04

బెల్టు షాపు కోసం ఘర్షణ పడుతున్న దృశ్యం

బెల్టు షాపు కోసం టిడిపి నేతల మధ్య ఘర్షణ

- మారణాయుధాలతో పరస్పరం దాడికి యత్నం

కళ్యాణదుర్గం, ఆగస్టు 6 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండలం ఏళ్లచింత గ్రామంలో బుధవారం బెల్ట్ షాప్ నిర్వహణపై తెలుగుదేశం నేతల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. గ్రామస్తుల కథనం మేరకు తెలుగుదేశం పార్టీకి చెందిన వడ్డే తిమ్మప్ప గత సంవత్సర కాలంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారు. అయితే అదే గ్రామానికి చెందిన మరో టిడిపి నేత వీరారెడ్డి మరో బెల్ట్ షాపుని తెరవడంతో ఘర్షణకు కారణమైంది. ఈ నేపథ్యంలో ఇద్దరు టిడిపి నేతల మధ్య బెల్ట్ షాపు నిర్వహణపై మారణాయుధాలు కొడవళ్ళు,ఇనుప రాడ్లు తీసుకొని ఘర్షణకు దిగారు. బెల్ట్ షాపు కోసం గ్రామంలో టిడిపిలో రెండు వర్గాలు ఏర్పడినట్లు అయింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

స్టేట్ బ్యాంక్ దోపిడి కేసుపై డిఐజి సమీక్ష

మీడియాతో డీఐజీ హిమోషి

హిందూపురం టౌన్ ఆగస్ట్ 6 ప్రభాతవార్త

అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి బుధవారం మధ్యాహ్నం హిందూపురానికి వచ్చారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పోలీస్ గెస్ట్ హౌస్ లో డిఎస్పి మహేష్ తో వివిధ నేరాల అంశాలపై ఆమె సమీక్ష చేశారు. అనంతరం మీడియాతో డిఐజి మాట్లాడుతూ ఇటీవల హిందూపురం మండలంలోని తూముకుంట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో జరిగిన భారీ దోపిడీ కేసు పురోగతిపై సమీక్ష చేసినట్లు చెప్పారు. అదేవిధంగా త్వరలో వినాయక చవితి సందర్భంగా హిందూపురం ప్రాంతంలో గణేష్ విగ్రహాల ఏర్పాటు తదుపరి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగే అంశాలపై చర్చించామని చెప్పారు. డీఐజీ తిరిగి ప్రయాణమై వెళ్లిపోయిన తర్వాత డిఎస్పి మహేష్ మీడియాతో మాట్లాడారు. చిలమత్తూరు మండలం టేకులోడు వద్ద జరి గిన అత్తా, కోడలి గ్యాంగ్ రేప్ సంఘట నలో కోర్టు లో కేసు ఏ దశలో ఉందని, అంతేకాకుండా హిందూపురం మండలం తూ ముకుంటలో 8 ఏళ్ల చిన్నారిని హత్య చేసిన ఘటనలో కోర్టులో ట్రయల్ వచ్చిన అంశంపై కూడా డీఐజీ సమీక్ష చేశారని వివరిం చారు. కార్యక్రమంలో సిఐ రాజ గోపాల్ నాయుడు వెంట ఉన్నారు.

ఆర్‌టిసీ అంటేనే హడలి పోతున్న ప్రయాణికులు

మార్గమధ్యలో ఆగిపోయిన భూపతి వారి పల్లి బస్సు

బస్సు వస్తుందని బస్టాండ్‌లో వేచి చూస్తున్న ప్రయాణికులు

తలుపుల, ఆగస్టు 06, ప్రభాతవార్త: అనివార్యమని ఆశయించిన గమ్యాన్ని చేరుకోలేకపోతున్న ప్రయాణికులు కాలం చెల్లిన బస్సులు : నిర్వహణ లేమితో ప్రయాణికులకు తప్పని తిప్పలు ఆర్, టి, సి అంటేనే ప్రయాణికులు పడలిపోతున్నారు. కదిరి డిపో లోనే తలుపుల వైపుకు వచ్చే బస్సులు మంచి కలెక్షన్లతో ముందుంటాయి. అటువంటి తలుపుల మండలానికి సరైన బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే కదిరి నుంచి తలుపుల మీదుగా భూపతి వారి పల్లి బస్సు గమ్యానికి చేరకుండా మార్గమధ్యలోనే ఆగిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూపతి వారి పల్లికి వెళ్లే బస్సు ఎక్కాలంటే ప్రయాణికులు భయపడుతున్నారు. ఎక్కడ ఆగిపోతుందో డ్రైవర్ కే తెలియని పరిస్థితి. డిపో నుంచి బయలుదేరే ఈ బస్సు చాలా పర్యాయాలు మార్గమధ్యలోనే ఆగిపోతుందని ప్రయాణికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. దీంతో ప్రయాణికులు తమ ఊర్లకు గమ్యానికి చేరాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భూపతి వారి పల్లెకు వెళ్లే బస్సు సరైన కండిషన్ లేకపోవడం వలన కదిరి నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు సమయానికి చేరుకోకపోవడం వలన తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. నిన్నటి రోజున మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తీరా గమ్యానికి చేరుకోగలమని ఆశపడ్డ ప్రయాణికులకు నిరాశ ఎదుర యింది. బస్సు మార్గమధ్యలో ఆగిపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల పరిస్థితి మరీ ఘోరం. ఎందుకంటే తమ దగ్గర పాసులు ఉన్నాయి లే అని బస్సు ఎక్కి భంగపడ్డారు. తమ దగ్గర డబ్బులు లేకపోవడంతో నానా అవస్థలు పడ్డారు. ఇకపోతే గతంలో భూపతి వారి పల్లెకు వెళ్లే బస్సు ఉదయం భూపతి వారి పల్లెకు వెళ్లి అక్కడి నుంచి కదిరికి వచ్చి తిరిగి తలుపుల ఓబుల్ రెడ్డి పల్లి మీదుగా పులిగిల్లపల్లి వరకు వచ్చి తిరుగు ప్రయాణంలో మంచి కలెక్షన్లతో వెళ్లేదన్నారు. నేడు ఆ సర్వీసును తలుపుల వరకే అధికారులు కేటాయించడంతో తలుపుల నుంచి దాదాపు పులిగిండ్లపల్లి వరకు 20 గ్రామాల వరకు ఉంటాయి. వారు ఇప్పుడు ప్రైవేటు వాహనాలను ఆశయిస్తున్నారు. ఉదయం 9:30 గంటలు దాటితే మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు బస్సు ఉండదు. తలుపులలో ఉదయం 10:30 గంటలకు బస్సు వెళితే తిరిగి 12:30 గంటల వరకు కదిరికి బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఆటోలు జీపులలో ప్రయాణాలు సాగిస్తున్నారు. భూపతి వారి పల్లి బస్సు మార్గమధ్యలో ఆగిపోవడంతో బస్టాండులో ఎదురుచూస్తున్న ప్రయాణికులు చేసేది లేక తమ గ్రామాలకు ప్రవేటు వాహనాలను అద్దెకు తీసుకొని వెళ్లారు. భూపతి వారి పల్లి బస్సును గతంలో మాదిరి నడపాలని పలువురు ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించే భూపతి వారి పల్లి బస్సును గతంలో మాదిరిగా మంచి కండిషన్ కలిగిన బస్సును నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు.

ఉపాధిహామీ సిబ్బంది నిర్లక్ష్యం

- పాడిరైతులకు శాపం

- దరఖాస్తులు సమర్పించినా ప్రతిపాదనలు పంపని వైనం - గోకులం షెడ్ల మంజూరు కొరకు రైతన్నలు ఎదురుచూపు

మినీ గోకులం షెడ్డు (ఫైల్‌ఫోటో)

పుట్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండలంలో ఉపాధిహామీ అధికారుల నిర్లక్ష్యం పాడిరైతులకు శాపంగా మారింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్ శాఖామంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా పాడిరైతుల అభ్యున్నతి కోసం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ పాడిరైతులకు వరం లాంటి గోకులం షెడ్లు నిర్మించుకునేందుకు అమల్లోకి తెచ్చింది. వీటి ద్వారా పాల ఉత్పత్తి పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. 90 శాతం ఉపాధిహామీ పథకం నిధులతో ఒక్కో షెడ్డు నిర్మాణానికి దాదాపు 2.30 లక్షలు రూపాయలు మంజూరు అవుతుండడంతో పాడిరైతులు అధిక సంఖ్యలో ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఈ పథకానికి ఎక్కువ మంది పాడిరైతులు దరఖాస్తు చేసుకున్నారు. మండల వ్యాప్తంగా 23 గ్రామ పంచాయతీలు వుండగా మొదటి విడత 43 షెడ్లు మంజూరు కావడంతో, వాటి నిర్మాణాలు కూడా పూర్తయ్యాయి. ఇంకా మిగిలిన పాడిరైతుల దరఖాస్తులు మాత్రం కార్యాలయానికే పరిమితం అయ్యాయి. పాడిరైతులు షెడ్ల నిర్మాణానికి అనుమతులు ఏమో దేవుడెరుగు కానీ వాటి మంజూరు కొరకు ఉపాధి హామీ అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపక పోవడంపై పలువురు పశుపోషకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శింగనమల నియోజకవర్గంలోని మిగిలిన మండలాల్లో ఇప్పటికే రెండవ విడత గోకులం షెడ్లు మంజూరయ్యాయి. కానీ పుట్లూరు మండలంలో అధికారుల అలసత్వంతో నిరీక్షణ తప్పడం లేదు. గత ప్రభుత్వం ఇలాంటివి ప్రవేశపెట్టక పోవడం, 2018లో నిర్మించిన గోకులాల బిల్లులు కూడా మంజూరు కాలేదు. తిరిగి ఈ ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వంలో వున్న పెండింగ్ బిల్లులు సైతం మంజూరు చేయడంతో పాడిరైతులు ఈ పథకంపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. కానీ మండలానికి కొన్ని షెడ్లకు మాత్రమే పరిమితి వుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పాడిరైతులకు ఉపయోగపడే ఈ పథకానికి పూర్తి సహకారం అందించాలని, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించకుండా నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పాడిరైతులు కోరుతున్నారు.

పంచా(యి)యతీ యాడికి పోతోంది..?

- ఎవరికీ పట్టని యాడికి పంచాయి(య)తీ

యాడికి(తాడిపత్రి),ఆగస్టు6,ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గంలో జనాభా పరంగానూ, ఆదాయ పరంగానూ, అభివృద్ధి పరంగానూ ముంద ంజలో ఉన్న యాడికి పంచాయతీ ప్రస్తుతం నిర్లిప్తతకు, నిర్లక్ష్యానికి కేంద్రంగా మారింది. ఏడాదికి రూ. 80 లక్షల నుంచి రూ. కోటి వరకు ప్రభుత్వం కేటాయించే ఆర్థిక సంఘం నిధులతో పాటు సాధారణ నిధులు, ఇంటి పన్ను లు, కొళాయి పన్నులు వంటి పలు రకాల ఆదాయాలతో కళకళలాడా ల్సిన పంచాయతీ కళావిహీనంగా తయారై దిక్కులేని దివానంగా మారింది. శాశ్వత ప్రాతిపదికన కార్యనిర్వహణాధికారి లేక పారిశుద్ధ్య పనులు, చెత్తఆ¬హనాల నిర్వహణ సక్రమంగా ముందుకు సాగడం లేదు. ఇటీవల చోటుచేసుకున్న నిధుల దుర్వినియోగంపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్య ంలో సర్పంచి మొదలు ఎంపీడీఓ, ఈఓఆర్డీ, పూర్వ ఈఓ, ఇంజినీర్ల వరకు జూనియర్ అసిస్టెంట్ లక్ష్మేంద్ర మీద నెపం నెటుతుండటం విదితమే. మొన్నటి వరకు వైద్య సెలవుల్లో ఉన్న అతను ఆగస్టు 4న విధులకు హాజర వుతారని, అతను వచ్చిన తర్వాత రికార్డులు పరిశీలిస్తే అసలు విష యం బోధపడుతుందని సదరు అధికారులు చెబుతూ సమాధానం దాటవేశారు. అయితే 5, 6వ తేదీ ల్లో యాడికికి వచ్చిన లక్ష్మేంద్ర అధికారులకు కనపడినట్లే కనపడి మాయమవ డంలో అంతరార్థం అధికారులకే తెలి యాలి. లక్ష్మేంద్ర నుంచి ఈవో ఆర్డీకి ఈవోగా బాధ్యతలు అప్పగిం చిన డీపీవో నాగరాజు నాయుడు రికార్డులు మాత్రం ఇంకా అప్పగిం చనట్లు, లక్ష్మేంద్ర ఎక్కడో తెరచా టున పూర్తి చేయాల్సిన రికార్డులు సరిచేసు



యాడికి పంచాయతీ కార్యాలయం

కుంటున్నట్లు తెలుస్తోంది. దాదాపు రూ. 30 లక్షల నుంచి రూ. 55 లక్షల వరకు అవినీతి జరిగినట్లు ఆరోపణలున్న యాడికి పంచాయతీపై అటు అధికారులు గానీ, పాలకులు గానీ దృష్టి సారించక పోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. పాలక వర్గం, అధికార పార్టీ నాయకుల మధ్య పోరుతో ఎవరికీ పట్టని యాడికి పంచాయతీ ఎటుపోతోందోననే ఆందోళన గ్రామస్థుల్లో నెలకొంది. గాడితప్పిన ఈ పంచాయతీని గాడినపెట్టే నాథుడె వరోనని పంచాయతీ పరిధిలోని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

ఎంపి లాడ్స్ నిధులను ఏడాదికి

5 నుంచి 10 కోట్లకు పెంచండి

- ఎంపి లాడ్స్ పనులకు పూర్తిగా జిఎస్‌టి మినహాయింపు ఇవ్వండి
- లోక్ సభలో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ డిమాండ్

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో

ఎంపి లాడ్స్ నిధులను ప్రతి ఏటా ఒక్కొక్క ఎంపికి కేటాయించే రూ.5 కోట్లను కేంద్ర ప్రభుత్వం 10 కోట్లకు పెంచాలని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ బుధవారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎంపి లాడ్స్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై జిఎస్‌టి మినహాయింపును కూడా ఇవ్వాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

పార్లమెంట్‌లో నిబంధన 377 కింద ఎంపి లాడ్స్ పథకంలో తక్షణ మార్పులు చేపట్టాలని బుధవారం పార్లమెంట్ సమావేశాల్లో విజ్ఞప్తి చేశారు. 2011 నుంచి ప్రతి ఎంపికి ఎంపి లాడ్స్ కింద ఏడాదికి 5 కోట్లు నిధులను కేటాయిస్తున్నారన్నారు. పెరిగిన ద్రవ్యోల్బనం, నిర్మాణ వ్యయాల పెరుగుదల, ప్రజా అవసరాలు పెరుగుదలతో నిధులు తక్కువ వస్తున్నాయని అనంతపురం లోక్ సభ వంటి గ్రామీణ నియోజకవర్గాల్లో తాగునీటి కొరత, రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పథకాలు చేపట్టేందుకు ప్రస్తుతం ప్రాథమిక అవసరాలకే ఎంపి లాడ్స్ నిధులు సరిపోవడం లేదని, అందులో భాగంగా రూ.5 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచాల్సిన అవసరం ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఎంపి లాడ్స్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై జిఎస్‌టి మినహాయింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

లోక్ సభలో మాట్లాడుతున్న అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

కేంద్రం అమలు చేస్తున్న ఇతర సంక్షేమ పథకాల మాదిరే ఎంపి లాడ్స్ పనులకు జిఎస్‌టి మినహాయింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి చర్యల ద్వారా వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతాల్లో గ్రామీణ అభివృద్ధి చర్యలకు గ్రామీణాభివృద్ధి చర్యలను విస్తృతంగా చేపట్టేందుకు కేంద్రం ఆదుకున్నట్లు అవుతుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ఇతర మంత్రిత్వ శాఖలను ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయం లోక్ సభలో చర్చనీయాంశంగా మారింది.

పెండింగ్ పనులను వేగవంతం చేయాలి..

- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 6 ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల పై ప్రత్యేక దృష్టిని సారించి వాటిని అమలు చేయాలని అలాగే సి.యం. ఓ. మంత్రులు మరియు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, రెవెన్యూ సెక్టార్, పి జి ఆర్ ఎస్, వివిధ సేవా పోస్టర్ల ద్వారా వచ్చిన ఫిర్యాదుల పెండింగ్ పనులను వేగవంతం చేసిఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచిడివిజన్ ,మండలస్థాయి రెవెన్యూ సెక్టార్ తదిత రఅంశాలకుసంబంధించిన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిపలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ కలెక్టర్ సమీక్షిస్తూ ముఖ్యంగా వివిధ రీతిలో వచ్చిన ఫిర్యాదులపై స్పందించివాటిని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో ఆయా శాఖలోపనిచేస్తున్న ఉద్యోగ సిబ్బంది సేవలను వినియోగించుకొని అర్జీదారులు సంతృప్తి పొందేవిధంగా చర్యలుతీసు కోవాలని సూచించారు. ప్రజలకు మంచిచేసేలాఅధికారులుముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షా కాలంలో పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని అలాగేచెత్తసేకరించితరలించేందుకు అవసరమైన చర్యలు తీసు కోవాలని సూచించారు. ఈ అంశంలో సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పౌరసరఫరా, పిజిఆర్ఎస్, ఐ వి ఆర్ ఎస్ చుక్కల భూముల ప్రక్రియ తదితర అంశాలలో పురోగతిని సాధించాలని, క్షేత్రస్థాయిలో ఉన్నతాసిల్దారులు, సి ఎస్ డి టి లు పిఎఫ్ షాపుల తనిఖీ తో పాటు నిత్యవసరసరు కులుసక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు. గుంతకల్, ఉరవకొండ, బొమ్మనహాల్, పామిడి ఎల్లనూరు,యాడికి తదితర మండలాల్లో రీఓపెన్ కేసులు ఉన్నందున వాటిని సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ శైలజ, ఈజీ ఆర్ ఎస్ తాసిల్దార్ వాణిశ్రీ, సర్వే ఏ.డి. రూప్ల నాయక్, కలెక్టరేట్ సూపర్డెంట్లు యోగేశ్వరి దేవి రియాజుద్దీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ముస్లిం మత పెద్దలతో సమావేశం

అభివృద్ధి పనులపై ముస్లిం మత పెద్దలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త

పట్టణంలో మదరసా ఏ దారుల్-ఉలుమ్-పుర్కానియా మసీదులో స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముస్లిం మత పెద్దలతో ఈద్గా కమిటీ పెద్దలతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశం లో ఈద్గా ఖబరస్తాన్‌లో త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనులు భవిష్యత్తు లో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. సమావేశంలో పీఠాధిపతి సయ్యద్ షహమీర్, పీర్‌ఖాద్రి, మౌలానా సమీవుల్లా, ఖస్మీ, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి నాయకులు బావుద్దీన్, బాబయ్య, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌లో 13 మందికి కారుణ్య నియామకాలు

- ఉత్తర్వులు అందించిన జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

కారుణ్య నియామక ఉత్తర్వులు అందిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, ఆగస్టు 6 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తూ మృతి చెందిన 13 మంది ఉద్యోగుల కుటుంబీకులకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగ నియామకాలు చేపడుతూ బుధవారం ఉత్తర్వులను అందించారు. జిల్లా పరిషత్ కార్యాల యం లోని జడ్పి చైర్మన్ ఛాంబర్‌లో చైర్మన్ గిరిజమ్మ చేతులు మీదుగా కారుణ్య నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. అంకిత భావంతో విధులు నిర్వర్తించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా వారికి స్థానాలను కేటాయిస్తూ ఉత్తర్వులను అందించారు. కార్యక్రమంలో జడ్పి సిఇఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్యతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టోపై విస్తృత ప్రచారం

సేవలకు మెచ్చి.. సాయమందించి..!

కాసులు కాజేశారంటే కేసులు కట్టడం లేదు

వార్డెన్లు సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకోండి

కర్ణాటక మద్యం జిల్లాలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టండి

4 >>

పేదల భూములు పెద్దలకు కట్టబెట్టొద్దు

డి.హిరెహాళ్ ఆగస్టు 6 ప్రభాతవార్త

మాట్లాడుతున్న సిపిఎం నాయకుడు మల్లికార్జున

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి పేరున పేద రైతుల భూములను ఆదాని, అంబానీ లాంటి పెద్దలకు కట్టబెట్టి పేదలకు అన్యాయం చేయరాదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున ప్రకటన ద్వారా పేర్కొన్నారు. మంగళవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలో మాట్లాడుతూ మండలంలో సాగులో ఉన్న పేద రైతుల వ్యవసాయ భూములను పరిశ్రమల అభివృద్ధి, సోలార్ ప్రాజెక్టుల పేరుతో అన్నదాతలకు అన్యాయం చేయొద్దని ఆయన డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వం భూ సేకరణ చేపట్టి వ్యవసాయం మీద ఆధారపడిన వ్యవసాయ కార్మిక కుటుంబాలకు, అన్నదాతలకు తగిన పరిహారం చెల్లించాలని ఆయన కూటమి ప్రభుత్వానికి తెలిపారు. అదేవిధంగా వేలాది ఎకరాల వ్యవసాయ భూములను కంపినీలకు ఆప్పగించి రైతులను బికారులుగా మారుస్తున్నారనీ వారు విమర్శించారు. రైతుల నుండి భూమి సేకరించిన గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు 30 సంవత్సరాలపాటు నెలకు రూ. 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రకటన ద్వారా నిలదీశారు.

హార్డ్వేర్ దుకాణంలో చోరీ

డి. హిరెహాళ్ ఆగస్టు 6 ప్రభాతవార్త

సందీప్ హార్డ్వేర్ దుకాణంలో చోరీ జరిగినట్లు ఆ దుకాణం యజమాని ఓబులాపురం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కోరి మల్లికార్జున తెలిపారు. ఆయన అందించిన వివరాల మేరకు మంగళవారం రాత్రి డి. హిరెహాళ్ మండల కేంద్రంలో బళ్లారి బెంగళూరు వెళ్లే 150ఎ జాతీయరహదారి పక్కన ఉన్న హార్డ్వేర్ దుకాణంలో జరిగిన చోరీలో రూ.15 వేల విలువ కలిగిన ఇనుము పరికరాలు, రూ.1000లు నగదును దుండగులు దోచుకెళ్ళారని ఆయన వాపోయారు. దుకాణంకు ఏర్పాటుచేసిన షెటర్ను దుండగులు చాకచక్యంగా గునపంతో తీసి చోరీకి పాల్పడ్డారని ఈ ప్రాంతంలో మరోసారి దుకాణాల్లో చోరీలు జరగకుండా పోలీసులు అడ్డుకట్టువేయాలని ఆయన కోరారు. హైవేపై రాత్రివేళల్లో పోలీసులు గస్తీపెంచాలని చేయాలని దొంగతనాల నియంత్రణకు డి.హిరెహాళ్ ఎస్ఐ తమసిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి తగిన చర్యలు చేపట్టాలని ఆయన విన్నవించారు.

పెన్షనర్ల సంక్షేమానికి విశ్రాంత ఉపాధ్యాయుడు విరాళం

పెన్షనర్ల సంఘం సంక్షేమానికి విశ్రాంత ఉపాధ్యాయుడు ఇలియాజ్ విరాళం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 6 ప్రభాతవార్త :

స్థానిక పెన్షనర్ల సంఘం సంక్షేమానికి విశ్రాంత అధ్యాపకుడు ఇలియాజ్ రూ. 10,116 లు ఆర్థిక విరాళం అందించారు. బుధవారం బుధవారం స్థానిక పెన్షన్ భవన్లో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో తన వంతు విరాళాన్ని పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మల్లికార్జున ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి ఇతర సభ్యుల సమక్షంలోఅందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, భగవాన్ దాస్, శివ ప్రసాద్, నాగరాజు, మరెన్న, హరికృష్ణ, పాతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహం అడ్డుకున్న అధికారులు

బ్రహ్మ సముద్రం ఆగస్టు 6 ప్రభాతవార్త

బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు

మండల పరిధిలోని భైరవానితిప్ప గ్రామమునందు బాల్యవివాహం చేస్తున్నారన్న సమాచారం తెలియటంతో వారి ఇంటికి ఐసిడిఎస్ సూపర్ వైజర్.పంచాయతీ కార్యదర్శి. వీఆర్ ఓ మరియు అంగన్వాడీ కార్యకర్తలు వెళ్ళి అమ్మాయికి 18 సంవత్సరముల నిండిన తర్వాతనే వివాహము చేయవలయునని ఆ విదంగా అతిక్ర మించి వివాహము చేసినచో చట్టరీత్యా నేరస్తులగుదురని అమ్మాయి తల్లి తండ్రులకు అవగాహన కల్పిస్తూ వాటినుండి 18 సంవత్సరములు నిండిన తర్వాతనే వివాహము చేస్తామనిఅంగికార పత్రం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రామాంజినమ్మ. విఆర్ఓ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్.అంగన్వాడీ కార్య కర్త తదితరులు పాల్గొన్నారు.

మామడూరులో దొంగల బీభత్సవం

బ్రహ్మసముద్రం ఆగస్టు 6 ప్రభాతవార్త

బాధితుడు భూతప్ప

బ్రహ్మసముద్రం మండలం మాముడూరు గ్రామంలో ఉండే భూతప్ప అనువ్యక్తి తన పొలంలో ఉండగా పింఛన్ డబ్బులు ఇతరఖర్చులకోసం పోగేసుకున్న 30000 వేలను గుర్తుతెలియని వ్యక్తులు కళ్ళల్లోకి కారంపొడి కొట్టి తన దగ్గర నుండిలాక్కొని వెళ్లిపోయారని బాధితుడు మండల వ్యాప్తంగా వరుస దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు ప్రజలు విమర్శించుకుంటున్నారు

మద్యం బెల్ట్ షాపు కోసం ఇరువర్గాల ఘర్షణ

ఇనుప రాడ్లతో దాడి చేస్తున్న అనుమానితులు

కంబదూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుందుర్పి మండలం ఎల్లచింత గ్రామంలో మద్యం బెల్ట్ షాపు నిర్వహణ కోసం ఇరువర్గాల మధ్య మంగళవారం ఘర్షణ చోటు చేసుకుంది. గ్రామంలో బెల్ట్ షాపు ఏర్పాటు కోసం వీరారెడ్డి, శ్రీనివాసులు వర్గాల మధ్య గొడవ జరిగింది.వీరారెడ్డి వేరే ఊరు నుంచి బంధువులను పిలిపించి శ్రీనివాసులు ఇంటిపై దాడి చేశారు. అడ్డు వచ్చిన శ్రీనివాసులు కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారు. గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనపై చర్యలు తీసుకున్నందుకు పోలీసులు విచారణ చేపడుతున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయుడు అంజనమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ ఆగస్టు 06 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కోట్నూరు ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు అంజన మూర్తి, ఉపాధ్యాయురాలు గీత ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయ్యారు. దీంతో బుధవారం కోట్నూరు పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు మండల



ఉపాధ్యాయురాలు గీతను సన్మానిస్తున్న దృశ్యం

విద్యాశాఖ అధికారి గంగప్ప, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగప్ప మాట్లాడుతూ అంజనమూర్తి చేసిన సేవలు, పాఠశాల అభివృద్ధి, ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటపటి మను అభినందించారు, ఏఐటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా అంజన మూర్తి అందించిన సేవలు అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి, మండల కార్యదర్శి నారాయణస్వామి, తౌసిఫ్, లక్ష్మణ్, మంజునాథ్, సురేష్, ప్రవీణ్, కరుణాకర్, వనజ, లీలావతి, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ ని విరాళంగా ఇచ్చిన బ్యాంకు ఉద్యోగి

కళ్యాణదుర్గం టౌన్ , ఆగస్టు 06 ప్రభాతవార్త

పాఠశాలకు టీవీని అందిస్తున్న బ్యాంకు ఉద్యోగి లోకేష్

కళ్యాణదుర్గం యూనియన్ బ్యాంక్ లో పనిచేస్తున్న లోకేష్శెట్టూరు మండలం బచ్చే హల్లి గ్రామం గొల్లల దొడ్డి ప్రాథమిక పాఠశాలకు బుధవారం టీవీని విరాళంగా అందించారు. విద్యార్థుల చదువులను దృష్టిలో ఉంచుకొని బ్యాంక్ ఉద్యోగి లోకేశ్ టీవీని పాఠశాలకు ఇవ్వడంతో మండల విద్యాశాఖ అధికారి వాణి దేవి, మరియు కాంప్లెక్స్ చైర్మన్రామకృష్ణ దాతను అభినందించారు.దాత లోకేష్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో పిల్లలకు సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన విద్య అవసరం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వాణి దేవి, బ్యాంకు ఉద్యోగి లోకేష్ ,చిన్నంపల్లి కాంప్లెక్స్ చైర్మన్ రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న, ఉపాధ్యాయుడు మంజునాథ్, పాఠశాల కమిటీ చైర్మన్ రాజన్న, గ్రామస్తులు మచ్చన్న, చిత్తయ్యా, సోమలింగ, బొమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

హెడ్ కానిస్టేబుల్ రమేష్ (ఫైల్ ఫోటో)

కంబదూరు, ఆగస్టు 06 ,ప్రభాతవార్త

కంబదూరు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ (50)బుధవారంఅనారోగ్యంతో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంబదూరు పోలీస్ స్టేషన్ లో గత ఐదుసంవత్సరాలనుంచి విధులు నిర్వహిస్తున్నారు. అనారోగ్యం బారిన పడడంతో నెల రోజులుగా హెడ్ కానిస్టేబుల్ రమేష్ సెలవులో ఉన్నారు. బుధవారం ఉదయం రమేష్ ఆరోగ్యం క్షీణించడంతో అనంతపురం సవీర ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతి పట్ల కంబదూరు ఎస్సై లోకేష్కుమార్,స్టేషన్ సిబ్బంది ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

మొక్కజొన్న మొలకలు తిని 26 గొర్రెలు మృతి

రామగిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త

మృతి చెందిన గొర్రెలు

మండలంలోని కుంటిమద్ది గ్రామానికి చెందిన బోయ ముత్యాలమ్మకు చెందిన 26 గొర్రెలు ఈడుపోయిన మొక్క జొన్న మొలకలు తిని బుధవారం మృత్యువాత పడ్డాయి. ఎండిపోయిన మొక్కజొన్న ఈ వర్షాలకు చిగురించడంతోఓ ఆ చిగురు తిన్న గొర్రెలు నాముకుని మృతి చెందాయి. ఈ విషయంపై టిడిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రంగయ్య వెంటనే స్పందించి పశువైద్యాధికారులతో మాట్లాడారు. వెంటనే డాక్టర్ మౌలాలిసాబ్, సిబ్బంది, రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకుని జరిగిన సంఘటనపై ఆరాతీశారు. అనంతరం బాధజతునికి జరిగిన నష్టాన్ని అంచనా వేయగా దాదాపు రూ.2.50లక్షలకుపైగా నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. దీనిపై తగిన విధంగా సహాయ సహకరాలు అందిస్తామని టిడిపి నాయకులు పేర్కొన్నారు.

ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ

బెలుగుప్ప, ఆగస్టు 6 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా మండల తహసిల్దార్ అనిల్ కుమార్, మండల వ్యవసాయఅధికారి పృథ్విసాగర్ తనిఖీచేశారు. తనిఖీలోభాగంగా గోదాముల్లోఉన్న ఎరువులను స్టాక్రిజిస్టర్లో నమోదు చేసిన ఎరువుల వివరములను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాంలో ఉన్న ఎరువులకు ఎరువుల లైసెన్స్లో ఫామ్ ఓ ఇంక్లూషన్ ఉన్నదా లేదా అని పరిశీలించారు. అనంతరం ఎరువుల దుకాణంలో ఉన్న రైతులతో మాట్లాడి ఎరువుల లభ్యతపై వారి అభిప్రాయం తెలుసుకున్నారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎరువుల లభ్యత యొక్క వివరములను ఖచ్చితంగా దుకాణం పట్టికపై నమోదు చేయాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడిన సంబంధిత ఎరువుల దుకాణంపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఎరువుల దుకాణంను తనిఖీ చేస్తున్న తహశీల్దారు అనిల్కుమార్, వ్యవసాయ అధికారులు

జాతీయస్థాయి క్రీడాపోటీలకు లేపాక్షి జవహర్ నవోదయ విద్యార్థులు ఎంపిక

-ప్రిన్సిపాల్ నాగరాజు

జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

లేపాక్షి, ఆగస్టు 6 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నాగరాజు

లేపాక్షి జవహర్ నవోదయ విద్యార్థులు ఇటీవల జరిగిన క్లస్టర్ స్థాయి క్రీడా పోటీల్లో జాతీయస్థాయికి 20 మంది క్రీడాకారులు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు. జూడోలో అండర్-19లో శ్రీవాణి, అండర్-17లో ఎస్ఎస్ విని, అండర్-14లో సింధు, హర్షిత, లాస్య, అక్షరలు జాతీయస్థాయికి ఎంపికయ్యారు. వీరు మధ్యప్రదేశ్ రాష్ట్రం బోపాల్లో జరిగే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారన్నారు. అదేవిధంగా ఏలూరులో జరిగిన క్రికెట్లో అండర్-17లో హేమలత, వినూత్న, భువనేశ్వరి, పాని ప్రకాష్లు జాతీయస్థాయికి ఎంపికయ్యారు. వీరు హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రం నవోదయ విద్యాలయంలో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటారన్నారు. యోగాలో అండర్-19లో నితిక్, అండర్-14లో చరణ్స్వామి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. వీరు జాతీయ స్థాయిలో జరిగే గుంటూరు నవోదయలో యోగా పోటీల్లో పాల్గొంటారు. అండర్-19 ఖోఖోలో సింహాద్రి ఎంపిక కాగా ఒరిస్సా రాష్ట్రంలోని కటక్ నవోదయ విద్యాలయంలో జరిగే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. బాల్ గేమ్స్లో భాగంగా వాలీబాల్లో అండర్-19లో భవ్యశ్రీ ఎంపిక కాగా రాజ్కోట్లోని నవోదయలో జరిగే జాతీయ క్రీడల్లో పాల్గొంటుందన్నారు. హ్యాండ్బాల్లో జయదీపిక జాతీయస్థాయిలో బీహార్ రాష్ట్రం పాట్నా నవోదయలో జరిగే జాతీయ హ్యాండ్బాల్ పోటీల్లో పాల్గొంటుందన్నారు. అండర్-17 బాస్కెట్బాల్ పోటీలో జుతేష్ మధ్యప్రదేశ్లోని బూన నవోదయ విద్యాలయంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని లేపాక్షి నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు.

లేపాక్షిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

లేపాక్షి, ఆగస్టు 6 ప్రభాతవార్త

వినతిపత్రం అందచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

లేపాక్షి మండల కేంద్రంలోని కంచిసముద్రం వెళ్లే రహదారితో పాటు జాతీయ రహదారికి ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని లేపాక్షి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పఠాన్ సద్రుద్దీన్ఖాన్ ఆర్అండ్బి ఏఇకి బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సద్రుద్దీన్ఖాన్ మాట్లాడుతూ జాతీయ రహదారిలో కంచిసముద్రం రహదారి కలుస్తుందని, కంచిసముద్రం వైపు నుండి వచ్చే వాహనదారులు జాతీయ రహదారిలోకి ప్రవేశించిన వెంటనే జాతీయ రహదారిపై వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో పలు ప్రమాదాలు జరిగాయని ఆరోపించారు. జాతీయ రహదారికి ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్కు వినతిపత్రం అందచేశారు. దీంతో ఆర్అండ్బి ఇంజనీర్ స్పందిస్తూ త్వరలో రహదారి పనులు ప్రారంభమవుతాయని ఆ సమయంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయిస్తామని సద్రుద్దీన్ఖాన్కు తెలిపారు.

మట్టి మిద్దె కూలడంతో తక్షణ సాయం

- పరామర్శించిన టిడిపి సీనియర్ నేత పయ్యావుల శీన

ఆర్థిక సాయం అందజేస్తున్న టిడిపి నేతలు

బెలుగుప్ప, ఆగస్టు 6 ప్రభాతవార్త

రెండు రోజులుగా కురుస్తున్న వర్షంకు బెళుగుప్ప మండలం బెళుగుప్ప గ్రామంలో ఎస్సీ కాలనిలో లక్షమేరి మల్లేషి మట్టి మిద్దె పడిపోయింది. మంత్రి పయ్యావుల కేశవ్ అన్న, టిడిపి నేత పయ్యావుల శీన ఆదేశాల మేరకు బుధవారం జిల్లా టిడిపి కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు తిప్పయ్యవెల్లి తక్షణ సహాయంగా రూ.3000 అందజేశారు. అలాగే అక్కడికి విఆర్ఓని, హౌసింగ్ ఏఈని ఇద్దరినీ పిలిపించి వీళ్లకు వెంటనే నష్ట పరిహారం అందించి కొత్త ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

-రజత పతకాలు సాధించిన విద్యార్థినులు అభినందించిన హెచ్ఎం, పీఈటీలు

పతకాలు సాధించిన విద్యార్థినులతో హెచ్ఎం పి.రాజేశ్వరి, పీఈటీలు సి.మారుతీప్రసాద్, పి.రాఘవేంద్ర

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఈనెల 4,5 తేదీల్లో చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగిన సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో ఉరవకొండ పట్టణంలోని జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఎస్. అమృత, సి.అంజలి, ఎస్.అనీఫా, వి.వైశాలి, బి.భవ్య, వి.అంజలి, ఎస్.సఫీయా, కె.సరిత అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రజత పతకాలు సాధించారని పాఠశాల హెచ్ఎం పి.రాజేశ్వరి, పీఈటీలు సి.మారుతీప్రసాద్, పి.రాఘవేంద్ర బుధవారం తెలిపారు. అనంతపురంజిల్లా జట్టుతరపున పాల్గొన్న వారు చిత్తూరు, తూర్పు గోదావరి, నెల్లూరు, పశ్చిమ గోదావరి జట్లపైన వరుసగా గెలుపొంది ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ఫైనల్స్లో కడప జిల్లాతో జరిగిన మ్యాచ్లో మంచి పోరాట ప్రతిభను కనబర్చారన్నారు. పాఠశాలకు చెందిన క్రీడాకారులు మంచి ప్రతిభను ప్రదర్శించి అనంతపురం జట్టు ద్వితీయస్థానంలో నిలిచి రజత పతకాలు సాధించడానికి కృషి చేశారని వారు రాష్ట్ర జట్టుకు ఎంపిక అయ్యే అవకాశాలున్నాయన్నారు. కాగా ఈనెల 3వ తేదీన పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి యోగాసన పోటీల్లో పాఠశాలకు చెందిన కె.మోక్షిత, కె.మోహిత్ వ్యక్తిగత ఆసనాలలో, రిథమిక్ ఫేర్ ఆసనాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వారు తెలిపారు. ఫుట్బాల్ క్రీడాకారిణులతోపాటు యోగాసనాల పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిని హెచ్ఎం, పీఈటీలతోపాటు పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

వ్యవసాయానికి నిరంతరంగా 9 గంటల విద్యుత్

ఆదేశించిన ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్

సమీక్ష నిర్వహిస్తున్న డైరెక్టర్ గురవయ్య

హిందూపురం ఆగస్టు 6 ప్రభాతవార్త

వ్యవసారంగానికి నిరంతరంగా 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్(టెక్నికల్) గురువయ్య ఆదేశించారు. స్థానిక ఆ శాఖ హిందూపురం డివిజన్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ సంపత్ కుమార్, స్థానిక ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందూపూర్ డివిజన్ విద్యుత్ సేవలపై, వినియోగదారులకు మెరుగైన సేవలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. 33/11 కె. వి. సబ్ స్టేషన్ సంబందించిన లైన్లలో అంతరాయాలు బాగా తగ్గించాలన్నారు. దీనికోసం ముందుగానే నిర్వహణ పనులు చూసుకోవాలని అవసరమమైన సామాగ్రి అందించేందుకు అత్యవసర సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. వ్యవసాయానికి 9 గంటలు నిరంతర సరఫరా అందించాలని, కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను తక్షణమే మంజూరు చేయాలనీ ఆదేశించారు. అవసరమైన సామాగ్రి అందుబాటులో వున్నదని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల ఇంటి పై కప్పు పై సౌర ప్యానెల్లు ఏర్పాటు చేసేందుకు సమ్మతి లేఖ తీసుకోవాలని కోరారు. గృహ వినియోగదారులు సూర్యఘర్ పథకాన్ని ప్రజలకు విరివిగా ప్రచారం చేయాలి. గృహ వినియోగదారులకి తాము వాడుకుంటున్న అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు ఏ.పి. విద్యుత్ నియంత్రణ మండలి 50 శాతం రాయితీ ఇచ్చారు. ఆగస్ట్ 1 నుండి డిసెంబర్ 31 వరకు ఈ రాయితీ ఉంటుంది. వర్క్ ఆర్డర్స్ తక్షణమే క్లోజ్ చేయాలనీ అందరు సెక్షన్ ఆఫీసర్స్ కు ఆదేశాలు ఇచ్చారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 155 333, వాట్స్ అప్ నెంబర్. 91333 31912 కు సమాచారం ఇవ్వవచ్చు అన్నారు. ఈ సమావేశానికి ఏఈలు, ఏఏఓ పాల్గొన్నారు.

రైతు బాధలు తెలిసినవాన్ని...రైతుకు సహకారం అందిస్తా

- బూదిలి సింగిల్విండో అధ్యక్షునిగా శంకర్రెడ్డి, డైరెక్టర్గా జనసేన నేత అనిల్ ప్రమాణస్వీకారం

- టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో పాలకమండలికి ఘన సన్మానం

సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ , చైర్మన్, డైరెక్టర్లను సన్మానిస్తున్న పార్టీ నాయకులు, సొసైటీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరిస్తున్న శంకర్రెడ్డి

గోరంట్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త

అను నిత్యం వ్యవసాయంలో వుంటూ రైతు బాధలు తెలిసినవాడిగా సింగిల్ విండో అధ్యక్షునిగా బాధ్యతలు చేపడుతున్నానని వాటిని దృష్టిలో పెట్టుకొని సహకార సొసైటీ ద్వారా రైతుల పంట సాగుకు మరింత సహకారం అందించేలా కృషి చేస్తానని బూదిలి సింగిల్ విండో అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేపట్టిన రామన్నపల్లి శంకర్రెడ్డి పేర్కొన్నారు. బూదిలి సహకార సొసైటీ అధ్యక్షుడు, ఇరువురు డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో భాగంగా బుధవారం బూదిలి గ్రామంలోని సొసైటీ కార్యాలయంలో మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, అధికారులసమక్షంలో నూతనంగా సింగిల్విండో అధ్యక్షునిగా ఎంపికైన శంకర్రెడ్డి, డైరెక్టర్గా ఎంపికైన అనిల్, మరో డైరెక్టర్గా కుల్లాయప్పలు అధికారుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్బాలకృష్ణచౌదరి, మాజీకన్వీనర్ సోమశేఖర్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, నిమ్మల శ్రీధర్, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, గోరంట్ల సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్రెడ్డి, వానవోలు సింగిల్ విండో అధ్యక్షులు పాయల రమణ, సుబ్బారెడ్డి, నాగేనాయక్, ఎంపిడిఒ నరేంద్రకుమార్, పచ్చ అశోక్, జనసేన మండల అధ్యక్షులు సంతోష్కుమార్, జిల్లాకార్యదర్శిసురేష్, కక్కల రఘునాథ్ రెడ్డి, సొసైటీ సిఇఒ అన్వర్బాష, అజంతుల్లా, జయరాం, జనసేననేత అనిల్యాదవ్ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో నూతనఅధ్యక్షులు శంకర్రెడ్డిమాట్లాడుతూ సహకార సొసైటీలు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని రాబోవు రోజుల్లో రైతుల ఆర్థిక స్వాబలంబన కోసం మరింతగా కృషి చేస్తానని శంకర్రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుశంకర్, గంధం బాలాజీ, బ్రహ్మచారి, ఈడిగ రవికుమార్, లక్ష్మీపతి, ఈడిగ కుమార్, రామచంద్ర, భూపాల్రెడ్డి, బర్కతుల్లా, ఓబుల్రెడ్డి తదితర స్థానిక నాయకులు నూతన ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షులు శంకర్రెడ్డి, డైరెక్టర్లు నవీన్, కుళ్లాయప్పలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

అనంతరం కార్యక్రమాలకు ముఖ్య అతిథులకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎంపిడిఒ నరేంద్రకుమార్ తదితరులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరేంద్రరాయల్, ఎస్వి నారాయణ, డైరెక్టర్ నబీరసూల్, చింతా భాస్కర్రెడ్డి, మాజీ సర్పంచు రవినాయక్, చాంద్బాష, జనసేన నాయకులు చిలమత్తూరి వెంకటేష్, పాగుతోట వెంకటేష్, గోవిందప్ప, శ్రీనివాసులు, వాల్మీకి శ్రీనివాసులు, శ్రీనివాస్నాయక్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

03ATP06_03ATP06.qxd 06-08-2025 PM 11:27 Page 1

నిరంతరం ప్రజల పక్షాన నిలిచేది సిపిఐ పార్టీనే

- ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

ర్యాలీ చేస్తున్న సిపిఐ నాయకులు

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త

నిరంతరం ప్రజల పక్షాన నిలిచేది సిపిఐ పార్టీనేనని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమిర్ప భుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జా ఫర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ నియోకవర్గ 11వ మహా సభలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శిలు పాళ్యం నారాయణ స్వా మి, చిరుతల మల్లికార్జున, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్‌లు హాజరయ్యారు. ముందుగా రామాల యం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ సిపిఐ జెండాను ఆవిష్కరించి అనంతరం ఆ పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి భారీ రార్యలీతో బయ ల్దేరి వాసవి కళ్యాణ మండపంలో నియోజకవర్గ మహా సబలను ప్రారంభించారు. సభకు నియోజ కవర్గ కార్య దర్శి టి.నారాయణ స్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ..

కమ్యునిస్టుల పురిటిగడ్డ శింగనమల మండలం అని మండల ంలోని తరిమెల, ఇల్లూరు గ్రామాల్లో కమ్యునిస్టు పార్టీ అగ్రనా యకులు తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖర్‌రెడ్డి, నీలం సంజీవరెడ్డి పుట్టా రని గల్లి నుంచి ఢిల్లీ వరకు పేరు మోసిన అడ్డ, ఉద్యమాల పురిటి గడ్డ శింగ నమల మండలం అని కొనియాడారు. భారత కమ్యునిస్టు పార్టీ నిరంత రం పేద ప్రజల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం లో స్మార్ట్ మీటర్లను బిగించే సమయంలో నారాలోకేష్ పాదయాత్ర చేస్తున్నప్పుడు స్మార్ట్ మీటర్లను పగల గొట్టమని చెప్పి, నేడు అదే స్మార్ట్ మీట ర్లను పేదల ఇళ్లకు బిగిస్తూ పేదలపై పెనుభారం మోపుతున్నారని విమర్శి ంచారు. ఎన్నికల ముందు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇస్తామని చెప్పి గద్దెనెక్కిన తర్వాత ప్రజలను నిట్టనిలువున మోసం చేస్తున్నారని, సూపర్‌సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకుని గద్దెనెక్కిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా అరకొరగా అమలు చేస్తూ ప్రజలను నిరాశకు గురి చేస్తున్నా ్నారు. కేంద్రం లోని భారతీయ జనతా పార్టీ భారత రాజ్యా ంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కి మనుధర్మ శాస్త్రాన్ని తీసుకు రావాలని ప్రయత్నం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు లేనిదే రాజ్యం లేదు. రైతు దేశానికి వెన్నుముఖ వంటి వాడని అలాంటి రైతులను నల్ల చట్టాలు తెచ్చి అణగదొక్కాలని చూస్తోం దన్నారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణ స్వామి, చిరుతల మల్లికార్జునలు మాట్లాడుతూ.. కేంద్రంలో మూడో సారి అధికారం లోచేపట్టిన నాటి నుంచి అభివృద్ధికి ఏ మాత్రం నోచుకోలేదని విమర్శించారు. అనంతరం శింగనమల నియోజ కవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నియోజకవర్గ కార్యదర్శిగా టి.నారాయణస్వామి, సహాయ కార్యదర్శిలుగా చిన్నప్ప యాదవ్, మరిస్వా మిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రాడు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్, శింగనమల మండల కార్యదర్శి మధు యాదవ్, పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య, నార్పల గంగాధర్, బుక్కరాయ సముద్రం బండి రామకృష్ణ, గార్లదిన్నె రాముడు, ఎఐ వైఎఫ్ జిల్లా నాయకులు శ్రీనాథ్‌చౌదరి, ఆనంద్, చేతి వృత్తిదారుల జిల్లాప్ర ధాన కార్యదర్శి హరికృష్ణ, సీనియర్ నాయకులు మరిస్వామి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు విటి.రామాంజినేయులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, మండల సహాయ కార్యదర్శి చేనేత మధు, మునిస్వామి, చికెన్ బాషా, ఆనంద్, బండి వెంకటరాముడు, రామసు బ్బారెడ్డి, శివారెడ్డి, లక్ష్మి దేవి, కరుణ, గంగాధర్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లును తక్షణమే తొలగించాలి

;- పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని సిపియం ధర్నా

ఆత్మకూరు ఆగష్టు 6 ప్రభాతవార్త

స్మార్ట్ మీటర్లు,పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ సిపియం పార్టీ మంగళవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిపియం మండల నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపియం నాయకులు మాట్లాడుతూ ఇంటి బిగిస్తున్న స్మార్ట్ మీటర్లును పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ఎన్నికల్లో మీరు ఇచ్చిన హామీను మరిచిపోయారని ఎద్దేవా చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలతో పేద ప్రజలపై వేలాది రూపాయలు భారం పడుతుందన్నారు.కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా మీటర్లు బిగించే ప్రయత్నాలు రద్దు చేయాలని డిమా ండ్ చేశారు.అనంతరం విద్యుత్ అధికారులకు పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజశారు. ఈ కార్యక్ర మంలో సిపియం నాయకులు రామయ్య ,జయమ్మ, రాము, చెన్నప్ప ,మహేష్, వెంకటమ్మ, సు వర్ణమ్మ, సత్యసాయి కార్మికులు సుంకన్న తదిత రులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సిపియం నాయకులు

త్యాగపూరిత ఉద్యమాలతోనే స్వేచ్ఛ హక్కులు పొందగలం

- దళిత మృతవీరులను స్మరించుకుంటు కొవ్వొత్తుల ర్యాలీ

కొవ్వొత్తుల తో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

త్యాగపూరిత ఉద్యమాలతోనే స్వేచ్ఛ హక్కులు సాధించుకోగల మని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. ఆత్మ గౌరవం కోసం ప్రాణాలు అర్పించిన కారంచేడు, చుండూరు దళిత మృతవీరులను స్మరించుక ంటూ బుధవారం రాత్రి ఏడు గంటలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ..కారంచేడులో 1985 జూలై 17న ఏడుగురు మాది గలను 1991 ఆగస్టు 6న చుండూరులో పదిమంది మాల లను అత్యం త దారుణంగా చంపారని అదే వరుసలో నీరుకొండ, పొదిరి కుప్పం, లక్ష్మి పేట, తిమ్మ సముద్రం వేంపెంటలో అనేకమంది ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటాలలో అశువులు భాషార్పన్నారు. వీరి ప్రాణ త్యాగాలతోనే 1989లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం వచ్చిందన్నారు. నేటికీ ఎస్సీ, ఎస్టీ లపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు పరంపర కొనసాగు తూనే ఉండడం బాధాకర మన్నారు. దళిత గిరిజనులకు రక్షణ కవచమైన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత కావాలన్నారు. కార్యక్ర మంలో మాల మహానాడు సుగమంచి శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ బెం జిమెన్, బేడ బుడగ జంగం అంజి. ఫైట్ ఫర్ రైట్స్ కేపీ రాజు, సమత సైనిక్ దళ్ ఇండ్ల రమేష్, జై భీమ్ సేన ఆకులేడు ఓబులేసు, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రామకృష్ణ, నారాయణస్వామి, బాలు, నాగరాజు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ గ్రాండ్‌గా ఇన్వెస్టిట్యూర్ సెర్ మెనీ

ఎన్నికైన విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ ప్రతినిధులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఇన్వెస్టిట్యూర్ వేడుక అనేది ఒక వ్యక్తికి కొత్త పదవి లేదా హోదాను అప్పగించే ఒక సాంప్ర ్దాయ కార్యక్రమం. ఈ వేడుక లో ఒక వ్యక్తికి సాధారణంగా ఒక నిర్దిష్టమైన చిహ్నం లేదా గుర్తింపును ప్రదర్శి స్తారు. హైదరాబాద్ ఇంగ్లీష్ మీడి యం స్కూల్ అనంతపుం ంలో దీనిని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు స్కూల్ హెడ్‌బా య్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్‌ను ఎ న్నుకొను టకు విద్యార్థుల ద్వారా ఎలక్షన్స్ జరిపించి వీరి ఫలితాల ద్వారా అభ్యర్థులను ఎన్నుకున్నారు. హెడ్ బాయ్ పి.రాజ్‌కుమార్, హెడ్ గర్ల్‌గా పి.జ్ఞానమహిత, డిప్యూటీ హెడ్‌బా య్‌గా బి.కౌసిక్, డిప్యూటీ హెడ్ గర్ల్ కె.అక్షయ్ ఎన్నుకునా న్నారు. ముఖ్య అతిథులుగా జిఎం.రామసుబ్బారెడ్డి, సిఇఒ ప్రతాప్‌రెడ్డి, ఎజిఎం శంకర్‌నారా యణలు హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ.. మన ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల పాత్ర గురించి విద్యార్థులకు తె లియజేస్తూ అలాగే ఓటు ద్వారా ఎన్నుకోబడే నాయకుల గురించి అవగాహన కల్పిస్తూ పాఠశాల ప్రతి ష్టను పెంచేందుకు కృషి చేసేలా విద్యార్థులలో నాయ కత్వ లక్షణాలను అభి వృద్ధి చేయాల్సిన బాధ్యత పాఠశాలకు ఉంది, కావున ఎన్నికలను నిర్వ హిం చి గెలుపొందిన స్కూల్‌హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్, డిప్యూటీ హెడ్‌బాయ్, డిప్యూ టీ హెడ్‌గర్ల్‌గా అభ్యర్థులకు నియామక బ్యాడ్జిట్స్ అంది ంచారు. అదే విధం గా గెలుపొందిన విద్యార్థులకు విద్యార్థుల సమస్యలు తెలుసుకొని మేనేజ్ మెంట్‌కు ఎ ప్పట ికప్పుడు తెలియజేయాలని నిబద్ధ తతలో అంకితభావంతో కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందంలో పాల్గొని వారికి అభినందనలు తెలియజేశారు.

బిజెపి తీర్థం పుచ్చుకున్న మాజీ సింగల్ విండో డైరెక్టర్.



బిజెపి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షులు రాజేష్

కూడేరు,

ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో డైరెక్టర్ హనుమంత్ రెడ్డి బుధవారం భారతీయ జనతా పార్టీలోకి అనం తపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డిని బిజెపి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలుకుతూ పార్టీ కండువాతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనుకొండ రాజేష్ మాట్లాడుతూ.. బిజెపి పార్టీలోకి వలసలు భారీగా పెరుగుతున్నాయని బిజెపి పార్టీపై అభిమానం ఉన్నవారు భారత ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎస్ మాధవ్ న్యాయకత్వంలో బిజెపి పార్టీ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీలోకి చేరిన హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. బిజెపి జిల్లా అధ్యక్షుడు బీసీ వర్గానికి చెందిన ఆయన రాజకీయంగా అనునిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతున్నాడని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నందున వారు చేస్తున్నటువంటి దేశం కోసం ప్రజల క్షేమం కోసం ఆకర్శితున్నై బిజెపిలో చేరడం జరిగిందని ఆయన విలేకరులకు తెలియజేశారు. పార్టీ బలోపేతం కోసం అనునిత్యం పాటుపడతానని అన్నారు.

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బ్రెస్ట్ ఫీడింగ్‌పై అవగాహన కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బ్రెస్ట్ ఫీడింగ్‌పై అవగాహన కార్యక్రమం యూత్ రెడ్డి క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ భాస్కర్‌నాయక్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల తల్లికి, పిల్లకు మధ్య సంబంధం ఏర్పడుతుందని, పిల్లల అవసరాలకు తగ్గట్టుగా తల్లి పాలు ఇవ్వడం చేస్తుందని, తల్లిపాలు ఎప్పుడైనా ఎక్కడైనా ఏ ప్రదేశంలో అయినా ఎలాంటి ఇబ్బంది లేకుండా పిల్లలకు ఇవ్వవచ్చు అన్నారు. తల్లి పాలను బిడ్డ పుట్టినప్పటినుంచి ఇవ్వాలని అలా ఇస్తేనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. దీనినే గోల్డెన్ హవర్ అని అన్నారు. బిడ్డ పుట్టినప్పటినుంచి తల్లికి మర్రిపాలు వస్తాయని ఇవి వారం రోజులు పాటు వస్తాయని వాటిని కూడా పిల్లలకి తప్పకుండా తాపించాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మశ్రీ మాట్లాడుతూ.. ఇలాంటి అవగాహన కార్యక్రమం ఆడపిల్లలకి తప్పనిసరి అని అన్నారు. యూత్ రెడ్ క్రాస్, కాలేజీ కో ఆర్డినేటర్ గిరిధర్ మాట్లాడుతూ.. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఉపయోగ ఉంటుందని, పాల ఉత్పత్తికి పోలాటిన్ అనే హార్మోను ఉపయోగపడుతుందని అలాగే పాలు స్థనంలో నుంచి స్రవించడానికి ఆక్సిటోసిన్ హార్మోను ఉపయోగపడుతుందని ఇది తల్లి బిడ్డకు కూడా మంచి బంధాన్ని ఏర్పరుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కామర్స్ హెచ్‌ఓడి శ్రీరాములు, ఇతర అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష - ఐసీడీఎస్ పి,డి నాగమణి

తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న ఐసీడీఎస్ పి,డి నాగమణి

తల్లిపాలవారోత్సవాల ర్యాలీ చేస్తున్న దృశ్యం

పామిడి ఆగస్టు 6 ప్రభాతవార్త

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని ఐసీడీఎస్ పి,డి నాగమణి పేర్కొన్నారు.పట్టణంలోని 1వ అంగన్వాడీ కేంద్రం నందు బుధవారం జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి ఐసీడీ ఎస్ పి,డి నాగమణి హాజం ్యయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలుతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుం దన్నారు.తల్లిపాలు బిడ్డ హక్కు అని,తొలి టీకా జీవిత కవచం, ఆరోగ్య భవితకు బలమైన పునాది అంటూ తల్లిపాలు ఇవ్వడం ద్వారా బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యకరమైన జీవితాన్ని సాగిస్తారని తెలిపారు. టివి సీరియల్స్ ఇతర వ్యాపకాలతో నిర్లక్ష్యా న్ని ప్రదర్శించకుండా తల్లులు,పిల్లలకు ఎక్కువ సమయాన్ని వెచ్చించా లని,పిల్లలు మొబైల్,టివి చూడకుండా వారి దృష్టిని విద్య, క్రీడలవైపు మళ్లిం చాలని తెలియజేశారు. తల్లిపాలకు మద్దతుయిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్సహాన్ని ప్రాధా న్యతను ఇద్దామ న్నారు.పిల్లల సమగ్ర ఆరోగ్యాభివృద్ధికి బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనం తరం ర్యాలీ చేపట్టి తల్లిపాల ప్రాముఖ్యతను తల్లులకు, బాలింతలకు వివరిం చారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ భారతి, సూపర్వైజర్లు లక్ష్మినారాయ ణమ్మ, రామలక్ష్మి,ఎంపిఎచ్ఏ శివయ్య, అంగన్వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై సమాజంలో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది : చన్నబసప్ప పాటిల్

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న చెన్న బసప్ప పాటిల్

బళ్లారి. ఆగస్టు 6 (ప్రభాతవార్త):

జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నది ఆందోళనకరమైన వాస్తవం, బాల్య వివాహాల గురించి సమాజంలో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని బాలల రక్షణ అధికారి చన్నబసప్ప పాటిల్ అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా బాలల రక్షణ యూనిట్, బాలల హెల్ప్‌లైన్ సెంటర్, పోలీసు శాఖ,జిల్లా విద్యా శాఖ సహకారంతో నగరంలోని కంటోన్మెంట్ ప్రాంతంలోని గాలిబ్ హైస్కూల్ (గ్రాంటెడ్)లో మంగళవారం నిర్వహించిన "బాల్య వివాహాలు, పోక్సో చట్టం మరియు మూఢనమ్మకాలు మరియు బాలల హక్కుల రక్షణ"పై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. బాల్య వివాహాల్లో పాల్గొన్న వ్యక్తులపై, పూజారులు, మౌలీలు, చర్చి పూజారులు మరియు ఆలయ పూజారులు, వివాహ పత్రాలను ముద్రించే ప్రింటింగ్ ప్రెస్‌లు, సంగీతకారులు, షామియానా సరఫరాదారులు, ఫోటోగ్రాఫర్లు మరియు వీడియోగ్రాఫర్లు బాల్య వివాహాల్లో పాల్గొన్న ఇతర వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్ శాఖ నుండి నీలోఫియా మాట్లాడుతూ,

బాల్య వివాహాలకు గురైన బాలికలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, తల్లిదండ్రులపై తీసుకోగల చట్టపరమైన చర్యలు, బాల్య వివాహం తర్వాత పిల్లల గర్భధారణ కేసులలో పోస్కో చట్టాన్ని ఎలా ప్రయోగించవచ్చో పిల్లలను లైంగికంగా వేధించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఇది ఎలా సహాయపడుతుందో విద్యార్థులకు వివరంగా చెప్పారు. చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది సుశీల్ చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్1098 పనితీరు, సేవలు, పిల్లల రక్షణ మరియు పునరావాసం గురించి సమాచారం అందించారు. సి ఆర్ పి షానవాజ్ మాట్లాడుతూ, బాల్య వివాహాలను నిరోధించడానికి పిల్లలందరూ ముందుకు రావాలని అన్నారు. వారు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఏమాత్రం భయపడకుండా పిల్లలు 1069 అనే హెల్ప్ లైన్ నెంబర్ కు కానీ, 112 అనే పోలీసు శాఖ హెల్ప్ లైన్ నెంబర్ కు గాని ఫోన్ చేసి తెలపాలని మీ కళ్ళ ముందు మీ చుట్టుపక్కల బాల్యవివాహాలు జరుగుతున్న పక్షంలో సమాచారాన్ని ఈ నెంబర్లకు తెలపాలని చెప్పారు. మన జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా చేసేందుకు ముందుకు రావాలని చెప్పారు. పోలీసు శాఖలోని నవదుర్గి విభాగానికి చెందిన పవిత్ర మాట్లాడుతూ సైబర్ నేరాలు ఇంటర్నెట్ భద్రత గురించి తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ నజీర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొరివిపల్లిలో ఇంటింటికీ బిజెపి కరపత్రాలు పంపిణీ

కరపత్రాలను పంపిణీ చేస్తున్న బిజెపి నేతలు

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొరివి పల్లి, జులా కాలువ గ్రామాల్లో బిజెపి మండల కన్వీనర్ ఓబిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇం టింటికీ వెళ్లి కేంద్రం ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. దేశంలో గత 11 సంవత్సరా లుగా జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఓబిరెడ్డి మాట్లాడుతూ.. 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి న తర్వాత దేశంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని, నేడు మోదీ అమలు పర్చిన ప్రతి ఒక్క సంక్షేమ పథకం కింది స్థాయి ప్రజలకు అందుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు ఓబుళేసు యాదవ్, మానవతి వెంకటయ్య, మల్లెల శ్రీనివాసులు, గుజ్జల యువరాజు పాల్గొన్నారు.

ఎన్ ఎండిసి ఉద్యోగ నియామకాల్లో 80 శాతం కన్నడిగులకు అవకాశం కల్పించండి

కేంద్రమంత్రి కుమారస్వామికి ఎంపీ తుకారాం విజ్ఞప్తి

కేంద్ర మంత్రి కుమారస్వామికి వినతి పత్రం అందజేస్తున్న ఎంపి తుకారాం

బళ్లారి,ఆగస్టు6(ప్రభాతవార్త):

ఉమ్మడి బళ్లారి జిల్లా పార్లమెంటు సభ్యుడు ఈ తుకారం న్యూఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు గనుల శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామిని కలిసి, బళ్లారి జిల్లా సండూరు తాలూకాలోని దోనిమలైలో ఉన్న కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని ఎన్ఎండిసి సంస్థ జరిపిన ఉద్యోగ నియామక ప్రక్రియలో కర్ణాటక పట్ల చూపిన వివక్షకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కర్ణాటక పారిశ్రామిక విధానం సరోజిని మహిషి నివేదిక ప్రకారం భవిష్యత్తులో జరిగే అన్ని నియామకాలలో కన్నడిగులకు 80 శాతం,65 శాతం ఉపాధి కల్పిం చాలని మంత్రిని అభ్యర్థించారు.దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కుమారస్వామి ఇందు కోసం ప్రత్యేక చట్టాన్ని ఆచరణలోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ నియామకాల్లో స్థానికులకు 60 నుంచి 80 శాతం వరకు అవకాశం కల్పించేలా చూస్తామని హామీ ఇచ్చారు.

అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య సుంకుల హరిత

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 6 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో వినాయక నగర్ లో నివాసం ఉంటున్న సుంకుల రవికుమార్ (40) గుత్తి రోడ్డు లోని సెంట్రల్ బ్యాంక్ లో మెసెంజర్ గా పనిచేస్తూ బుధవారం బ్యాంకులోని బాత్రూంలోకి వెళ్లి సెలైన్ తాగి , అనంతరం ఉరివేసుకొని మృతి చెందాడు. సుంకుల రవికుమార్ మృతి చెందినట్లు భార్య సుంకుల హరితకు బ్యాంకు మేనేజర్ వేణుగోపాల్ ,అసిస్టెంట్ మేనేజర్ హరిత ఫోన్ ద్వారా తెలియజేశారు. మృతునికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అధికంగా అప్పులు చేసి నేను బతకనివ్వమని భార్యకు చెబుతుండే వాడిని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నది. ఫిర్యాదు నిమిత్తం మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ శాంతి లాల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలి సిపిఎం డిమాండ్

స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలని ఏ ఈ కి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

బుక్కరాయసముద్రం,

ఆగస్టు 6 ప్రభాతవార్త

స్మార్ట్ బీటర్లు బిగింపు ఆపాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్లన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి కుల్లాయప్ప ,సీనియర్ నాయకులు శివారెడ్డి, మండల కమిటీ సభ్యులు నాగేంద్ర, నాయకులు సంజీవరెడ్డి, వెంకట కొండ ,హరికృష్ణ, నాగలింగమయ్య, చెన్నప్ప ,పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు స్మార్ట్ మీటర్లు బిగించే కి వస్తే అడ్డుకుంటామని స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని గత వైసిపి ప్రభుత్వంలో నారా లోకేష్ స్వయాన చెప్పారు. అదే స్మార్టమీటర్లను బిగించడానికి రావడం అన్యాయం అన్నారు. విద్యుత్ ఛార్జీల పేరుతో బాదుడే బాదుడు అని చెప్పిన చంద్రబాబు నాయుడు ,ఏడాదికే 15 వేల కోట్లు చార్జీలు భారం మోపడంతో పాటు మరో 1200 కోట్లు చార్జీలు భారం వేసేందుకు సిద్ధంగా ఉన్నారు .మరో విద్యుత్తు ఉద్యమం కు సిద్ధం కావాలని సిపిఎం పిలుపునిచ్చారు .స్మార్ట్ మీటర్లు వద్దు పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. అనంతరం విద్యుత్ ఏఈ కి మెమరాండం ఇవ్వడం జరిగింది.

మత్తు పదార్థాలకు యువత దూరంగాఉండాలి

- మై భారత్ స్టేట్ కోఆర్డినేటర్ బిసాటి భరత్

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6

04ATP06_04ATP06.qxd 06-08-2025 PM 11:12 Page 1

రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో'పై విస్తృత ప్రచారం

- బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీపై ఇంటింటి ప్రచారం

- గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తున్న వైనం

తాడిపత్రిలో పేరం స్వర్ణలత ఆధ్వర్యంలో ప్రచారం

చిక్కేపల్లిలో సర్పంచి నాగలక్ష్మి ఆధ్వర్యంలో..

రాయలచెరువులో వైసీపీ నాయకుడు నాగేష్ ఆధ్వర్యంలో

పెద్దపేటలో మహిళా నాయకురాలు లక్ష్మిదేవి ఆధ్వర్యంలో

పిన్నేపల్లిలో సీనియర్ నాయకులు బాలా రమేష్‌బాబు ఆధ్వర్యంలో

తూట్రాళ్లపల్లిలో మండల కన్వీనరు సంజీవరాయుడు ఆధ్వర్యంలో

తాడిపత్రి, ఆగస్టు 6, ప్రభాతవార్త:

జులై 18 నుంచి ప్రతిష్టాత్మకంగా వైఎస్సార్‌సీపీ ప్రారంభించిన 'రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో' కార్యక్రమాన్ని ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. జులై 25న పెద్దవడుగూరు మండలంలో తాడిపత్రి నియోజకవర్గ బాధ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొని బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ గురించి ప్రజలకు వివరించిన తర్వాత నాయకులు, కార్యకర్తలు మరింత విస్తృతంగా జనాల్లోకి తీసుకొనిపో తున్నారు. తాడిపత్రిలో పేరం స్వర్ణలత, కంచం రామ్మోహన్‌రెడ్డి, జిలాన్ బాషా, కాశీ మనోజ్ తదితరులు ఇంటింటికి తిరిగి రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో క్యూఆర్ కోడ్‌ల ద్వారా ప్రజలకు తాము కోల్పోతున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్నారు. ఇక యాడికి మండలంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెన్న పూస వెంకట్రామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్‌బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, మండల కన్వీనరు సంజీవరాయుడు తదితరులు తమ నాయకుడు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు దిగ్విజయంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. యాడికి పంచాయతీ పరిధిలో బాలా రమేష్ బాబు, రాయలచెరువులో తలారి నాగేష్, ఉపేంద్రగౌడ్, రషీద్, చందనలో వెంకట్రామిరెడ్డి, తూట్రాళ్లపల్లిలో సంజీవ రాయుడు, కేశవరెడ్డి, నగరూరులో బ్రహ్మానందరెడ్డి, రుక్మాంగదరెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఆది నారాయణరెడ్డి, బోగాల కట్టలో వెంకట్రామిరెడ్డి, హనుమంతరెడ్డి, పుప్పాలలో దేవేంద్ర ,గంగ్‌రాజు, సుదర్శన్,గంగాధర్, ప్రభాకర్,వెంకట్రా ముడు, చిక్కేపల్లిలో సర్పంచి నాగలక్ష్మి, అశోక్‌రెడ్డి, చింతలాయపల్లిలో బయపరెడ్డి, మల్లికార్జున,వాసు, కమలపాడులో భాస్కరరెడ్డి, హరీష్‌రెడ్డి, వేములపాడులో సాంబశివుడు, రంగారెడ్డి, రసూల్, పుల్లారెడ్డి, కుళ్లాయిరెడ్డి, పెద్దపేటలో మహిళా నాయకురాలు లక్ష్మిదేవి, రామకృష్ణారెడ్డి తదితరులు ఇంటింటికి వెళ్లి తెదేపా ప్రభుత్వం బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పటి వరకు ఎన్నెన్ని పథకాలతో ఎంతెంత లబ్ధిని కోల్పోయారో క్యూఆర్ కోడ్‌తో వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. క్రమం తప్పకుండా రోజుకు కొన్ని కుటుంబాల చొప్పున నిర్దేశించుకొని రాష్ట్రంలో వైఎస్ జగన్, నియోజకవర్గంలో కేతిరెడ్డి పెద్దారెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకొని అన్ని సంక్షేమ ఫలాలు పొందవచ్చని వారు ప్రచారం చేస్తున్నారు.

సేవలకు మెచ్చి.. సాయమందించి..!



రంగనాయకులుకు ఆర్థిక, స్థల సాయమందిస్తున్న నాగార్జునరెడ్డి

తాడిపత్రి, ఆగస్టు 6, ప్రభాతవార్త:

తమ కుటుంబానికే గాక రాయలసీమ ఉద్యమాల్లో, కరోనా సమయంలో సామాజిక సేవా దృక్పథం కనబరచిన తన అనుచరుడు యక్కలూరు రంగనాయకులుకు రాయలసీమ యునైటెడ్ ఫోర్స్(రఫ్) అధ్యక్షులు, టీఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తిప్పిరెడ్డి నాగా ర్జునరెడ్డి దాదాపు రూ. 7 లక్షల విలువైన సాయాన్ని బుధవారం అందజేశారు. తమ చారిటబుల్‌ట్రస్ట్‌కు చెందిన ప్రజాహిత కార్యక్రమాల్లోనూ, రఫ్ ఆధ్వర్యంలో సాగిన ఉద్యమ కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్న రంగనాయకులు కుటుంబానికి సాయినగర్ కాలనీలో రూ. 6 లక్షలు విలువైన ఇంటి స్థలం, ఇంటి నిర్మాణా నికి రూ. లక్ష నగదు సాయం ఆయన అందించారు. ఈ కుటుంబానికి టిడ్కో ఇళ్లు మంజూరైనప్పటికీ మౌలిక వసతుల కల్పనలో నెలకొన్న నిర్లక్ష్యంతో గృహయోగం లేకపోవడంతో ఈ సాయం అందించినట్లు నాగార్జునరెడ్డి తెలిపారు. రజక వృత్తితోనే ఇద్దరు కుమారులను చదివించుకుంటున్న రంగ నాయ కులుకు ఈ సాయం ఎంతో ఉప యోగపడుతుందని భావిస్తున్నట్లు, స్నేహి తుల సాయంతో ఇప్పటి వరకు మూడు కుటు ంబాలకు సొంతింటి కల నెరవేర్చామని ఆయన వివరించారు. దీన్ని పీ4 అంటా రో..పీ5 అనుకుంటారో పాలకు లకే తెలియాలని ఆయన వ్యంగోక్తి విసిరారు. ఈ కార్యక్రమంలో రా య లసీమ యు నైటెడ్ ఫోర్స్ నాయకులు పుట్లూరు భాస్క రరెడ్డితో పాటు నరసిం హు లు పాల్గొన్నారు.

వార్డెన్లు సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకోండి

ప్రతి రోజు ఎఫ్ఆర్ఎస్ రిపోర్టును పరిశీలించండి - హాస్టల్స్‌ను కూడా ప్రతి రోజు తనిఖీలు చేయండి - ఏబీసీడబ్ల్యూవోలకు డీడీ ఖుష్బూ కొఠారి ఆదేశం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా హాస్టల్ వార్డెన్ స్థానికంగా నివాసం ఉంటూ ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 12:30 గంటల నుండి 1:30 గంట వరకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుండి 9 గంటల వరకు విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి ఏబీసీడబ్ల్యూవోలను ఆదేశిం చారు. బుధవారం నగరంలోని బీసీ వెల్ఫేర్ జిల్లా కార్యాలయంలో ఏబీసీడ బ్ల్యూ వోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడు తూ... జిల్లాలో 55 బీసీ హాస్టల్స్ ఉన్నాయని, ఇందులో 3 నుండి పీజీ వరకు 7887 మంది వసతి పొందుతూ చదువుతున్నారన్నారు. ప్రభుత్వ భవనాల్లో ఉన్న హాస్టల్స్‌లో రూ.కోట్లాది రుపాయిలతో మరుమత్తుల పనులు చేస్తున్నామని, ఇందులో చాలా హాస్టల్స్‌లో పనులు పూర్తి అయ్యాయ న్నారు. అదే విధంగా ఆర్‌డబ్ల్యూవో ద్వారా 22 యూనిట్లు (ఒక యూనిట్‌కు నాలుగు) మరుగుదొడ్లు నిర్మించడానికి పనులు ప్రారంభిస్తున్నామన్నారు. ఈ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇన్వి టర్లు కూడా వెంటనే ఇన్‌స్టాల్ చేయించాలన్నారు. ప్రతి నెల వైద్య శిబిరం, ప్రతి రెండు నెలలకు ఒక సారి తల్లిదండ్రుల సమావేశం నిర్వహిం చాల న్నారు. మెనూ ఖచ్చితంగా అమలు చేయించాలన్నారు. ప్రతి రోజు మీ పరిధిలోని హాస్టల్స్‌ను తనిఖీలు చేసి ఆన్‌లైన్‌లోనే రిపోర్టులను పంపించాలని ఆదేశించారు. అదే విధంగా వార్డె న్లు, వర్కర్లు ప్రతి రోజు ఉద యం 6 గంటలకు ఎఫ్ఆర్ ఎస్ హాజరు వేసేలా చర్యలు తీసుకుకోవాలని, అలా ప్రతి రోజు వారి ఎఫ్ఆర్ఎస్ రిపో ర్టును పరిశీలించి, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న వార్డెన్లపై చర్యలు కోసం జిల్లా కార్యాల యానికి రిపోర్టు పంపించాలని ఆదేశిం చారు. వార్డెన్లు విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తు న్నప్పటికీ చర్యలు తీసుకోకపోతే మీపై చర్యలు తీసుకు ంటామని ఏబీసీ డబ్ల్యూవోలను డీడీ హెచ్చరించారు. అదే విధంగా ప్రతి రోజు హాస్టల్స్ తో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచు కోనేలా చర్యలు తీసుకో వాలని, అలాగే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యార్థులతో సెలవు చిటీలు రాయించుకున్న తర్వాతనే వారి తల్లిదండ్రులు వెంట పంపిం చాలన్నారు. ఈనెల6,7 తేదీల్లో ఫ్రెషర్స్ డే వేడుకలను పండుగ వాతావర ణంలో నిర్వ హించేలా చర్యలు తీసుకోవాల న్నారు. వీటితో అనేక అంశాలపై చర్చించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఏబీసీడ బ్ల్యూవో సుభాషిణి, తాడిపత్రి ఏబీసీడబ్ల్యూవో రంగ మ్మ, కళ్యాణదుర్గం ఏబీసీడబ్ల్యూవో గంగాద్రి, ఉరవకొండ ఏబీసీడబ్ల్యూవో మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీసీడబ్ల్యూవోలతో మాట్లాడుతున్న డీడీ ఖుష్బూ కొఠారి

తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన తప్పనిసరి

.మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా

అనంతపురం వైద్యం ఆగస్టు 6 ప్రభాతవార్త

తల్లిపాల వారోత్సవాల లో భాగంగా మెడికల్ కళాశాల సామాజిక వైద్యశాస్త్ర విభాగం , ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మెడికల్ విద్యార్థులకు నర్సింగ్ విద్యార్థినిలకు నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, పీడియాట్రిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్, కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విజయేశ్వరి తిలకించి అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్ సోనియా మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను సమాజంలోని తల్లులందరికీ, మహిళలందరికీ, ముఖ్యంగా చదువుకుంటున్న విద్యార్థులకు తెలియజేసినట్లయితే తల్లిపాలతో మంచి వ్యాధి నిరోధక శక్తి సామర్థ్యాన్ని పుట్టిన పిల్లలు తెచ్చుకొని వ్యాధుల సంక్రమణకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటారని, తల్లిపాల వలన వచ్చే వ్యాధి నిరోధక శక్తి సామర్థం జీవితమంతా వ్యాధులు నియంత్రణలో ప్రముఖ పాత్ర వహిస్తుందని, అందుకే ప్రతి తల్లి కనీసం రెండు సంవత్సరాల పాటు తమ పిల్లలకు పాలను ఇవ్వాలని, డబ్బా పాలు కంటే తల్లిపాలే శ్రేయస్కరం అన్న విషయాన్ని సమాజంలోని మహిళలందరికీ తెలియజేయాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్ మాట్లాడుతూ మన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తల్లిపాల బ్యాంకు ఉందని, అక్కడ పాలతో తల్లిపాలు అవసరమయ్యేవారు తీసుకోవచ్చని తెలిపారు. సామాజిక వైద్యశాస్త్ర విభాగం సామాజిక బాధ్యతలో భాగంగా ఆరోగ్య అవగాహన శిబిరాలను ప్రిన్సిపాల్ సూపరింటెండెంట్ సహకారంతో నిర్వహిస్తున్నామని తన ఎస్ పి ఎమ్ సిబ్బంది కృషి ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు డాక్టర్ భాస్కర్ నాయక్ డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సుష్మ, డాక్టర్ గీతాంజలి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ హేమలత, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

- డిఆర్‌ఓ మలోలా

అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న డిఆర్‌ఓ

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 6 ప్రభాతవార్త

పంచాయితీ మరియు మునిసిపాలిటీ పరిధిలో ఉన్న నీటి వనరుల ఆక్రమణలను గుర్తించి ప్రభుత్వ నిబంధనల మేరకు అట్టివారిపై నోటీసులు జారీ చేసి తొలగించే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఓ మలోలా సంబంధిత శాఖఅధికారులనుఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీకాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి నిఘా కమిటీ సమావేశాన్ని డిఆర్‌ఓ నిర్వహించిపలుఆదేశాలుసూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెరువ ులు, నీటి వనరులు మరియు ట్యాంక్ బెడ్స్ లో ఉన్న ఆక్రమణలను అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సమన్వయంతో ఒక బృందంగా క్షేత్రస్థాయిలో వెళ్లి అక్కడ ఉన్న వాస్తవ స్థితిగతులను పరిశీలన చేసి ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని, నీరు సాఫీగావెళ్లేం దుకుఅవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.386 ప్రకారం ఇంతకుముందు ఎన్ని చెరువులు, నీటి వనరులు ఆక్రమించారు, వాటిలో ఎన్ని ఆక్రమణలు తొలగించారు, తదితరఅంశాలకుసంబంధించి ఈ సందర్భంగా సమీక్షించారు. వచ్చే సమావేశంలో ఈ అంశాలలో పురోగతిని సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారితెలిపారు.ఆక్రమణలను గుర్తించి వాటిని వారంలోగా తొలగించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలోఇరిగేషన్ ఎస్సీ విశ్వనాథరెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, పంచాయతీరాజ్, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

కాసులు కాజేశారంటే కేసులు కట్టడం లేదు

ఃతూట్రాళ్లపల్లి మహిళా సంఘాల ఆవేదన - ఏడాదిగా పోలీసుల చుట్టూ తప్పని ప్రదక్షిణ

యాడికి(తాడిపత్రి), ఆగస్టు 6, ప్రభాతవార్తః ప్రభుత్వం తమ కుటుంబాల అభివృద్ధికి కేటాయించిన నిధులు ద్వాక్రా సిబ్బంది కాజేశారని, వారిపై కేసు నమోదు చేసి రికవరీకి చర్యలు తీసుకో మని పోలీసుల చుట్టూ ఏడాదిగా తిరుగుతున్నా కేసులు కట్టడం లేదని తూట్రాళ్లపల్లికి చెందిన మూడు మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాడికి మండలంలోని తూట్రాళ్లపల్లికి చెందిన లక్ష్మీ, సరస్వతి, లలితా స్వయం సహాయక సంఘాల కు చెందిన రూ. 4,42,498లు సెర్ప్ సిబ్బంది రమేష్, లక్ష్మినారాయ ణలు స్వాహా చేశారని, వారు సొమ్ము సొంతానికి వాడుకున్నట్లు 2023 జూన్‌లోనే డీఆర్‌డీఏ అధికారులు కూడా తమ విచారణతో నిర్ధారించారని సభ్యులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది జనవరి 27వ తేదీ నుంచి నాలుగు సార్లు యాడికి పోలీసులను ఆశ్రయించామని, వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు వాపోయారు. తాము పోలీసు స్టేషన్‌కు వచ్చినప్పు డల్లా వివరాలు నమోదు చేసుకోవడం, మళ్లీ రమ్మనడం పరిపా టిగా మారిందని, పోలీసు లు పట్టించుకోకుంటే తమకు ఎవరు న్యాయం చేస్తారని సంఘం సభ్యులు తెలిపారు. పోలీసు స్టేషన్ చుట్టూ తిరుగుతుంటే నిధులు స్వాహా చేసినవారు తమను నిర్లక్ష్యంగా చూస్తున్నారని, తామే తప్పుచేసినట్లు స్టేషన్ చుట్టూ తిరగాల్సి వస్తోందని వారు వాపోయారు.

ఇప్పటికైనా పోలీసులు స్పందించి నిందితు లపై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బాధిత మహిళలు కోరుతున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన రుణ మొత్తం సభ్య లకు ఇవ్వకుండానే కాజేసిన సంఘటన ఒకటి, ఇతర రుణాల తిరిగి చెల్లిం పులకు సంబంధించిన సొమ్ము బ్యాంకుకు జమచేయ కుండా స్వాహా చేసిన సంఘటన మరొకటి చోటు చేసుకోవడం, రెండింటికి సంబంధించి నిందితులు ఒకరే అయినట్లు బాధితుల ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేయడానికి ప్రయత్ని స్తున్నామని పోలీసులు చెబుతున్నట్లు ఏపీఎం చంద్రశేఖర్ తెలిపారు.

విలేకరులతో మొరపెట్టుకున్న బాధిత మహిళలు

పోలీసు స్టేషన్ వద్ద సంఘం సభ్యుల ఎదురుచూపులు

చంద్రమోహన్ మృతి పార్టీకి తీరని లోటు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి

చంద్రమోహన్ పార్థికదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం ఆగస్టు 6 ప్రభాతవార్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కరాయ సముద్రం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు,మడకశిర చంద్రమోహన్ (55) గుండెపోటుతో బుధవారం ఉదయం హఠస్మరణము చెందడం పట్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చంద్రమోహన్ వైసీపీ పార్టీ స్థాపించినప్పటి నుంచి నిస్వార్థంగా పార్టీ బలోపేతానికి కృషి చేశారని చంద్రమోహన్ నిబద్ధతగల నాయకుడిగా గుర్తింపు పొందాలని ఆయన పేర్కొన్నారు .వారి మృతి పార్టీకి కుటుంబానికి తీరనిలోటని ఆయన అన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో చంద్రమోహన్ పార్తివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం గ్రామంలోని వైసిపి, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి చంద్రమోహన్ పార్థికదేహాని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేత్రపర్వంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం

అనంతపురం వైద్యం ఆగస్టు 6 ప్రభాతవార్త

పవిత్ర చాతుర్మాస సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా.విజయసాయి కుమార్ 18వ చాతుర్మాస దీక్షలో భాగంగా చతుర్మాసం లోని 8 ద్వాదశి లలో 8 విశేష కళ్యాణాలను నిర్వహించే క్రంలో బుధవారం తపోవనంలోని శివశక్తి సాయి ఆలయంలో లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం వేడుకగా జరిగింది.

ఉదయం శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి సుప్రభాత సేవ తో ప్రారంభమై అనంతరం అభిషేకం,విశ్వక్షేన ఆరాధన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి కళ్యాణాన్ని మనూరు నాగరాజు స్వామి పర్యవేక్షణలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ నిర్వహించారు. అనంతరం ప్రసాద వినియోగం, ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ ప్రాంతాలలో నారాయణ సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో దేవాలయ ధర్మకర్త శ్రీరాములు, దేవేంద్ర, రాఘవేంద్ర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

క్యర్ణాటక మద్యం జిల్లాలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టండి

అనంతపురం వైద్యం ఆగస్టు 6 ప్రభాతవార్త

కర్ణాటక మద్యం జిల్లాలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశించారు బుధవారం ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అనంతపురం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెం టరామ్మోహన్ రెడ్డి తో కలిసి అనంతపురం జిల్లా ఇన్స్పెక్టర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవోదయం 2.0 లో భాగంగా సారా రహిత గ్రామాలను రూపొందించాలని పేర్కొన్నారు అన్ని మద్యం షాపులలో ఎమ్మార్పీ ధరలు సమయపాలన పాటించేలాగా చర్యలు చేపట్టాలని నాటు సారా కేసులలో ముద్దాయిలను అరెస్టు చేసి శిక్షపడేలాగా చూడాలన్నారు పెండింగ్ లో ఉన్న గ్రేవ్ క్రైమ్ నాన్ గ్రేవ్ క్రైమ్ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తి చేసి చార్జిషీట్ నమోదు చేయాలని ఆదేశించారు కల్లు దుకాణాలలో నిరంతరం తనిఖీ చేసి కల్తీకల్లు నివారించాలని అన్నారు

ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ డిసీ నాగమద్దయ్య

9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఈ నెల 9వ తేదిన ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

కావున 9న శనివారం ఉదయం 10:30 గంటలకు గిరిజన, భవనం, పాతూరులో నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ అధికారులు, గిరిజన నాయకులు కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.